సాక్షి
డా. బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ

గురువారం । 19 । సెప్టెంబర్ । 2024



గణపతి లడ్డూ @ రూ.1.07 లక్షలు


పి.గన్నవరం: జి.పెదపూడి లక్ష్మీ గణపతి ఆలయం వద్ద లడ్డూను బుధవారం స్థానికు డైన పోలిశెట్టి చిన సత్యనారాయణ రూ.1.07 లక్షలకు వేలంలో దక్కించుకున్నారు.



చిరుత ఎక్కడ!

లాలాచెరువు, దివాన్ చెరువు రిజర్వు ఫారెస్టులో సంచరిస్తుందంటున్న చిరుతపులి జాడ చిక్కడం లేదు. అది ఎక్కడ తిరుగుతుందో తెలియడం లేదు. - 8లో

1.98 లక్షల క్యూసెక్కుల విడుదల



ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి బుధవారం సాయంత్రం 1,98,551 క్యూసెక్కుల మిగులు జలాలను సముద్రంలోకి విడుదల చేశారు. బ్యారేజీ వద్ద నీటిమట్టం 10.70 అడుగులకు చేరింది. డెల్టా కాలువలకు 14,200 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు.

ప్రతి నిరుద్యోగికీ నెలకు రూ.3000



20 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. అది జరిగే వరకు ప్రతి నిరుద్యోగికీ రూ.3 వేల నిరుద్యోగ భృతి చెల్లిస్తాం.

1 – రామచంద్రపురం ఎన్నికల ప్రచార సభలో ఎమ్మెల్యే వాసంశెట్టి సుభాష్

రైతుకు ఏటా రూ.20 వేల సాయం



టీడీపీ ప్రభుత్వం వస్తే అన్నదాతా సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకూ ఏటా రూ.20 వేల సాయం అందిస్తాం.

2 – ముమ్మిడివరం ఎన్నికల ప్రచార సభలో ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు

తల్లికి వందనం ద్వారా ప్రతి విద్యార్థికీ రూ.15 వేలు





కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థికీ రూ.15 వేల చొప్పున తల్లుల ఖాతాల్లో వేస్తాం

3 – రాజోలు, పి.గన్నవరం ఎన్నికల ప్రచార సభల్లో ఎమ్మెల్యేలు దేవ వరప్రసాద్, గిడ్డి సత్యనారాయణ

18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు రూ.1500



18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు ప్రతి నెలా రూ.1500 వారి వారి అకౌంట్లలో జమచేస్తాం.

4 – మండపేట ఎన్నికల ప్రచార సభలో ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు

ప్రతి ఇంటికీ ఏటా మూడు సిలిండర్లు ఉచితం



టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికీ ఏటా మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తాం.

5 – అమలాపురం ఎన్నికల ప్రచార సభలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు

ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం.

6 – కొత్తపేట ఎన్నికల ప్రచార సభలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

గతేడాది జూన్‌లోనే ఇచ్చారు



అమ్మ ఒడి పథకం కింద ఆర్థిక సాయాన్ని గతేడాది జూన్‌లోనే తల్లుల ఖాతాలో వేశారు. ఈ ఏడాది ఇప్పటి వరకు ఇవ్వలేదు. ఈ ఏడాది కూడా వస్తుందని ఆశతో ఎదురు చూస్తున్నాం. తల్లికి వందనం పేరుతో ఆర్థిక సాయం అందిస్తే పిల్లలను బాగా చదివించుకోవడానికి వీలవుతుంది.

– యనమదల వీరవెంకట దుర్గాలక్ష్మి, గృహిణి, రాయవరం

ఇచ్చిన హామీని నెరవేర్చాలి



ఎన్నికల సమయంలో కూటమి నాయకులు ఇచ్చిన హామీని నెరవేర్చాలి. తల్లికి వందనం పేరున ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మంది పిల్లలను పథకం ద్వారా నగదు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఇది నమ్మి కూటమికి ఓట్లు వేశాం. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఊసే లేదు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఇచ్చిన మాట ప్రకారం ఏటా క్రమం తప్పకుండా ఇచ్చారు.

– ముత్తాబత్తుల జయమణి, ఇసుకపూడి, అంబాజీపేట

నిరుద్యోగ హామీని అమలు చేయాలి



కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం నిరుద్యోగులకు ప్రతి నెలా నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటించింది. ఇది నమ్మి యువత ఓట్లు వేసి గెలిపించారు. వంద రోజులకు దగ్గరవుతున్నా నేటికి నిరుద్యోగ భృతిపై ప్రభుత్వం ఏ ప్రకటనా చేయలేదు. భృతి ఎప్పటి నుంచి ఇస్తారో ప్రభుత్వం ప్రకటన చేయాలి. ప్రతి గ్రామంలో 150 నుంచి 200 వరకు నిరుద్యోగులు ఉన్నారు.

– కొనుకు రమేష్, ఎంబీఏ, అల్లవరం

రైతును పట్టించుకోవడం లేదు



ఖరీఫ్ ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న ఇంకా రైతుకు ఆర్థిక సాయం అందలేదు. దీనివల్ల పెట్టుబడి కోసం ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోంది. గత ప్రభుత్వం సాగుకు ముందే బ్యాంక్ ఖాతాలో సాయాన్ని జమ చేసేది. ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఎన్నికల హామీ ఇచ్చిన మేరకు తొలి విడత పంట సాయం అందించాలి.

– కదలి దుర్గారావు, రైతు, సూర్యారావుపేట, ఆలమూరు మండలం

నిరుద్యోగ భృతి ఇచ్చి ఆదుకోండి



ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం నిరుద్యోగులకు చేయతనందించాలి. ఉద్యోగం వచ్చే వరకు నిరుద్యోగ భృతి ఇచ్చి ఆదుకోవాలి. ఈ విషయంలో ప్రభుత్వం ఆలస్యం చేయకుండా వెంటనే సాయం చేయాలి.

– మెరుగుముచ్చల చాముండేశ్వరి, బి.కాం, ఆత్రేయపురం

రూ.1,500 ఇవ్వాలి



ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ప్రతి మహిళకు రూ.1,500 ఇవ్వాలి. ప్రతి నెల క్రమం తప్పకుండా ఇస్తారని ఆశిస్తున్నాం. ఇలా చేసినప్పుడు పేద మహిళలకు మేలు చేసిన వాళ్లవుతారు

– పెయ్యల అరుణకుమారి, గృహిణి, దబ్బవంతెన రోడ్డు, అమలాపురం

ఉచిత సిలిండర్ల కోసం చూస్తున్నాం




చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు ఏడాదికి మూడు సిలిండర్లు ఇవ్వాల్సిందే. ఎప్పటి నుంచి ఇస్తారా అని ఎదురు చూస్తున్నాం. సిలిండర్ ధరలు పెరగడం మాకు చాలా ఇబ్బందిగా ఉంది. ఉచిత సిలిండర్ ఇస్తే చాలా మేలు జరుగుతుంది.

– సంగాని గంగాయమ్మ, బలుసుతిప్ప, కాట్రేనికోన మండలం

సూపర్ సిక్స్.. మోసం ఫిక్స్

- తల్లికి వందనం కోసం 1.43 లక్షల మంది ఎదురు చూపు
- నిరుద్యోగ భృతి మాటే లేదు
- ఉపాధి అవకాశాల కోసం 6.5 లక్షల మంది ఎదురుతెన్నులు
- రైతు భరోసా సాయం కోసం 1.53 లక్షల మంది పడిగాపులు
- ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదు
- నెలకు రూ.1,500 కోసం 7 లక్షల మంది ఆశలు
- మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల కోసం మూడు లక్షల కుటుంబాల నిరీక్షణ



సాక్షి అమలాపురం: ఎన్నికల ముందు ఇచ్చే హామీల విషయంలో మాట తప్పడం.. హామీల అమలులో మడమ తిప్పడంలో చంద్రబాబు సిద్ధహస్తుడు. ఈ విషయాన్ని బాబు రాజకీయ ప్రత్యర్థులే కాదు.. ఆయన అనుయాయులు కూడా అంగీకరించే నిజం. దీనిని మరోసారి నిజం చేసి చూపిస్తున్నారు సీఎం చంద్రబాబు. సాధారణ ఎన్నికల ముందు 'బాబు ష్యూరిటీ... భవిష్యత్‌కు గ్యారెంటీ' అనే నినాదంతో ఊదరగొట్టేసి, అధికారంలోకి వచ్చిన తరువాత ఎలా వాటి నుంచి తప్పించుకోవచ్చో దారులు వెతుక్కుంటున్నారు. అధికారం చేపట్టి వంద రోజులకు దగ్గరలో ఉన్నా సూపర్ సిక్స్ పథకాల లబ్ధి ఒక్కరికి కూడా అందకపోవడం విశేషం.


ఏ ఊతమూ లేకుండా గెలవలేని ఉత్తర కుమారుడు చంద్రబాబు. ఆయన ప్రచారాస్త్రాలు కూడా ఉత్తర కుమార ప్రగల్భాల్లాగే ఉత్తుత్తివే అంటుంటారు విజ్ఞులు. నమ్మించి మోసం చేయడం ఆయన సహజ నైజం. ఆర్భాటంగా హామీలు ఇచ్చేయడం.. తీరా గెలిచాకా ఏవో గొళ్లాలు పెట్టి గెలిపించిన వారికి రిక్తహస్తం చూపడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. తాజాగా సూపర్ సిక్స్ అంటూ ఊదరగొట్టిన పథకాలన్నీ ఎప్పుడిస్తారా అని ఆయా లబ్ధిదారులు ఎదురుచూస్తుంటే.. ఆ ఊసే ఎత్తకపోవడం వారిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పద్నాలుగేళ్ల పదవీ కాలంలో ఆయన చరిత్ర చూసిన ప్రతి ఒక్కరికీ ఈ విషయం స్వానుభవమే. పదవే పరమావధిగా అలవికానివని తెలిసినా నోటికొచ్చిన పథకాలు ప్రకటించేస్తూ.. అందిన ఊతాలన్నీ పట్టుకు వేలాడుతూ ఎలాగోలా అందలం ఎక్కేయడం.. ఆనక తూచ్ అనడం.. చంద్రబాబూ నువ్వెప్పటికీ మారవు బాబూ అని ప్రజలు తలబాదుకుంటున్నారు.

ప్రతి మహిళకు రూ.1500




ప్రతి మహిళకు రూ.1,500 ఇస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. ప్రభుత్వం వచ్చిన తరువాత దీని ప్రస్తావనే లేకుండా పోయింది. జిల్లాలో 18 ఏళ్ల నుంచి 60 ఏళ్ల వయసు ఉన్న వారు 6.08 లక్షల మంది ఉంటారని అంచనా. అంటే నెలకు ఈ పథకం ద్వారా రూ.91.21 కోట్లను మహిళల ఖాతాలో జమ చేయాల్సి ఉంది. ఇదీ గాలికొదిలేశారు.

మహిళలకు ఉచిత బస్సు



కర్ణాటక, తెలంగాణ తరహాలో రాష్ట్రంలో కూడా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని ఎన్నికల్లో హామీ ఇచ్చారు. దీనిని అమలు చేస్తామని చెబుతున్నారే తప్ప ఎప్పటి నుంచి అనే దానిపై ఇప్పటి వరకు స్పష్టత ఇవ్వలేదు. జిల్లాలో సుమారు 9.1 లక్షల మంది వరకు మహిళలు ఉన్నారని అంచనా.


రైతుకు ఆర్థిక సాయం లేదు



కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ సమ్మాన్ నిధిని తొలి దఫా రూ.రెండు వేలు రైతుల ఖాతాల్లో జమ చేసింది. ఎన్నికల ముందు రైతుకు ఇస్తానన్న ఆర్థిక సాయం రూ.20 వేలలో వాటాను చంద్రబాబు విడుదల చేయలేదు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వైఎస్సార్ రైతు భరోసా, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కలిపి రైతులకు ఏటా రూ.13,500 మూడు దఫాలుగా అందించేవారు. దీని వల్ల రైతులకు ఖరీఫ్, రబీలో పెట్టుబడికి కొంత వరకు వెసులుబాటు దక్కేది. తొలి విడతగా మే నెలలోనే రాష్ట్ర ప్రభుత్వం తన వాటా రూ.7 వేలలో రూ.5,500 వరకు రైతుల ఖాతాలో జమ చేసేవారు. జిల్లాలో వైఎస్సార్ రైతు భరోసా కింద ఏడాదికి సగటున 1,45,890 మంది రైతులకు 102.12 కోట్లు అందించింది. దీనిని పరిగణనలోకి తీసుకుంటే రైతుల ఖాతాలో రాష్ట్ర ప్రభుత్వం తొలి విడతగా కనీసం రూ.తొమ్మిది వేలు అయినా జమ చేయాల్సి ఉంది. అంటే రూ.131.30 కోట్లు రైతులు ఖాతాలో జమ చేయాల్సి ఉన్నా ఒక్క రూపాయి విదల్చలేదు. ఇప్పటికే రైతులు ఖరీఫ్ మొదలుపెట్టడం ప్రస్తుత వర్షాలకు దెబ్బతినడం కూడా జరిగిపోయింది.



మూడు సిలిండర్లు... 'గ్యాసేనా?'



'ప్రతి ఇంటికీ ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు'. ఆరు పథకాలలో ఇదొకటి. కాని ఇంత వరకూ దీని ఊసేలేదు. జిల్లాలో సుమారు 4.3 లక్షల కుటుంబాలు ఉన్నాయి. వీటిలో కనీసం 3.9 లక్షల కుటుంబాలకు ఏడాదికి వినియోగించే సిలిండర్లలో మూడు చంద్రబాబు ప్రభుత్వం ఉచితంగా అందించాల్సి ఉంది. ఒక్కొక్క సిలిండర్ ధర రూ.833 వరకు ఉంది. మూడు సిలిండర్లకు కలిపి కుటుంబానికి ఏడాదికి రూ.2,499 అందాల్సి ఉంది. ఈ విధంగా చూస్తే జిల్లాలోని మూడు సిలిండర్ల లబ్ధి ఏడాదికి రూ.97.46 కోట్ల వరకు రాయితీ సబ్సిడీగా అందించాల్సి ఉంది. ఇప్పటి వరకు ఒక్క సిలిండర్ అందించలేదు.


సంవత్సరం	విద్యార్థులు	లబ్ధి (రూ.కోట్లలో)
2019–20	1,37,994	206.99
2020–21	1,44,797	217.19
2021–22	1,45,462	218.19
2022–23	1,38,833	208.24

అమ్మకు వందనం



పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికి రూ.15 వేల చొప్పున అందిస్తామని చంద్రబాబు సూపర్ సిక్స్‌లలో ప్రధానమైనది. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ రూ.15 వేలు చొప్పున వేసేస్తామని ఓట్లు వేయించుకున్నారు. జిల్లాలో రావులపాలెం సభలో బాబు ఇదే విషయం చెబుతూ తన పథకాల వల్ల జనాభా పెరుగుతోందన్నారు. పాఠశాలలు తెరిచి మూడు నెలలు దాటినా ఇప్పటి వరకు అమ్మకు వందనం సొమ్ములు తల్లుల ఖాతాల్లో పడలేదు. సుమారు 1,68,000 మంది విద్యార్థులు ఈ పథకానికి అర్హులు. వీరందరికీ ఈ ఆర్థిక సంవత్సరం రూ.252 కోట్లు మంజూరు చేయాల్సి ఉంది. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో విద్యా సంవత్సరం ఆరంభంలోనే అమ్మ ఒడి సొమ్ములు తల్లుల ఖాతాల్లో వేసేసేది. ఏడాదికి సగటున 1,41,775 మందికి తల్లుల ఖాతాల్లో రూ.212.65 కోట్లు జమ చేసేది.

భృతి మరచిన 'బాబు'



అధికారంలోకి రాగానే యువతకు 20 లక్షలు ఉద్యోగాలు.. లేకుంటే నిరుద్యోగ భృతి ఇస్తానని బాబు సూపర్ సిక్స్‌లో హామీ ఇచ్చారు. యువత నమ్మి ఓట్లు వేశారు. జిల్లాలో 6,00,604 కుటుంబాలు ఉన్నాయి. సీఎం చెప్పినట్టు చూస్తే కనీసం 4.8 లక్షల మందికి ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల్లో ఉద్యోగాలు కల్పించాలి. పదో తరగతి నుంచి ఆపై చదువుకున్న ప్రతి ఒక్కరికీ భృతి రూ.మూడు వేల చొప్పున నెలకు రూ.144 కోట్లు అందించాల్సి ఉంది. గత ప్రభుత్వం వలంటీర్ వ్యవస్థ ద్వారా 9,581 మందికి, సచివాలయం ద్వారా 4,360 మందికి, ఆర్బీకేలలో విలేజ్ అగ్రికల్చర్ ఆఫీసర్లు (వీఏఏ) 273 మంది, విలేజ్ హార్టీకల్చర్ ఆఫీసర్లు (వీహెచ్ఏ) 188 మందికి ప్రభుత్వ కొలువులు ఇచ్చిన విషయం తెలిసిందే.

పథకం పేరు	లబ్ధిదారులు	అందాల్సిన లబ్ధి (కోట్లలో..)
తల్లికి వందనం	1,68,000	252
రైతుకు ఆర్థిక సాయం	1,45,890	204.24
నిరుద్యోగ భృతి	4,80,000	1,728
మూడు ఉచిత సిలిండర్లు	3,90,000	97.46
మహిళకు రూ.1,500	6,03,000	1,094.52
ఆర్టీసీ ఉచిత ప్రయాణం	9,10,000	–

బంపర్ హిట్

రాష్ట్ర చరిత్రలోనే సంక్షేమ ప్రస్థానాన్ని సమున్నత శిఖరాలకు తీసుకుని వెళ్లిన కాలం గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాం. నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో 2019–24 మధ్య అర్హతే ప్రామాణికంగా, ప్రజలకు సంతృప్తకర స్థాయిలో సంక్షేమాన్ని అందించారు. ప్రతి ఇంటి తలుపు తట్టి మరీ గడప వద్దనే సంక్షేమ లబ్ధిని అందించారు. ఏవైనా కారణాలతో అర్హులెవరైనా మిగిలిపోతే వలంటీర్ల ద్వారా వెతికి పట్టుకుని మరీ లబ్ధి చేకూర్చారు. క్యాలెండర్ ప్రకారం ముందుగానే ఏ పథకం ఏ తేదీన అమలు చేస్తారో చెప్పి మరీ సంక్షేమాన్ని అందించారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి పండు ముదుసలి వరకూ.. ఏదో ఒక పథకం కింద లబ్ధి చేకూర్చారు. జగనన్న అమ్మ ఒడి, వైఎస్సార్ రైతు భరోసా, వైఎస్సార్ ఆసరా, చేయూత, చేదోడు, విద్యా దీవెన, వసతి దీవెన, విద్యా కానుక, గోరుముద్ద, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, విలేజ్ హెల్త్ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్ వంటి వినూత్న పథకాలతో ప్రజలకు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎంతో మేలు చేశారు. వాటిలో కొన్ని..



- మహిళలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలు పథకాల ద్వారా నేరుగా ఆర్థిక లబ్ధి చేకూర్చారు. ఐదేళ్లలో చేయూత పథకంలో 73,993 మంది మహిళలకు రూ.401 కోట్లు, జగనన్న చేదోడు (సున్నా వడ్డీ) కింద 33,498 మందికి రూ.145.94 కోట్లు, వైఎస్సార్ ఆసరా ద్వారా 27,417 మందికి రూ.728.9 కోట్లు, జగనన్న తోడు కింద 1,12,217 మంది మహిళలకు రూ.167.61 కోట్ల మేర ఆర్థిక భరోసా కల్పించారు. ఇప్పుడు ఇటువంటి సాయమేదీ లేకపోగా ఇస్తామన్నది కూడా ఇవ్వకుండా మస్కా కొట్టేందుకు ప్రయత్నిస్తున్నారంటూ చంద్రబాబు సర్కారుపై మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
- గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో 'అమ్మ ఒడి' పథకంలో ప్రతి ఏటా 1,62,000 మంది విద్యార్థుల తల్లుల ఖాతాలో రూ.243 కోట్లు జమ చేసేవారు. ఇంటర్ విద్యార్థులకు విద్యా దీవెన కింద 34,764 మందికి రూ.32.74 కోట్లు, వసతి దీవెనలో 34,261 మందికి రూ.32.61 కోట్లు అందేవి.
- గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో జిల్లావ్యాప్తంగా 512 గ్రామ/వార్డు సచివాలయాలు ఏర్పాటు చేశారు. ఒక్కో సచివాలయానికి 8 మంది చొప్పున 4,096 మందికి ప్రభుత్వ కొలువులు ఇచ్చారు. విద్య, వైద్య శాఖల్లో ఖాళీలు భర్తీ చేశారు. గత ఐదేళ్లలో 20,000 వేలకు పైగా ఉద్యోగాలు అందించిన ఘనత నాటి సీఎం జగన్‌కే దక్కుతుంది.
- గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో రైతు భరోసా పథకంలో ప్రతి ఏటా 1.32 లక్షల మందికి సుమారు రూ.130.87 కోట్లు చొప్పున గత ఐదేళ్లలో 1,33,502 మందికి రూ.584.64 కోట్లు అందజేశారు. ప్రస్తుతం సీఎంగా వైఎస్ జగన్ ఉంటే ఇప్పటికే భరోసా నిధులు అందేవి.



క్లుప్తంగా

వేంకటేశ్వరస్వామికి వెండి కవచం సమర్పణ



స్వామికి అలంకరించిన వెండి కవచం, చిత్రంలో దాత తదితరులు

సఖినేటిపల్లి: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలోని ఉపాలయంలో కొలువైన వేంకటేశ్వరస్వామికి బుధవారం సఖినేటిపల్లిపాలేనికి దంతులూరి కుమార వర ప్రసాద వెంకట సత్యనారాయణరాజు, కుటుంబ సభ్యులు సంపూర్ణ వెండి కవచం బహూకరించారు. సుమారు రూ.3.50 లక్షల విలువైన ఈ వెండి కవచం 3.400 గ్రాముల (రాళ్లతో కలిపి) బరువు ఉంది. ఈ మేరకు బుధవారం ఆలయంలో అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణకు దాత అందజేశారు. వెండి కవచానికి ముందుగా ఆలయ ప్రధాన అర్చకుడు పాణింగిపల్లి శ్రీనివాస కిరణ్, స్థానాచార్య వింజమూరి రామరంగాచార్యులు, వేద పండితుడు చింతా వెంకట శాస్త్రి ప్రత్యేక పూజలు చేసి, సంప్రోక్షణ నిర్వహించారు. అనంతరం వేంకటేశ్వరస్వామికి అలంకరించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ పి.విజయ సారథి, అయినవిల్లి సత్యనారాయణ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

2,123 కిలోల రేషన్ బియ్యం పట్టివేత



సీజ్ చేసిన రేషన్ బియ్యంతో అధికారులు

రావులపాలెం: అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని రాజమహేంద్రవరం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు, స్థానిక రెవెన్యూ, సివిల్ సప్లయి అధికారులతో కలిసి బుధవారం సీజ్ చేశారు. మండలంలోని రావులపాడు వద్ద రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచినట్టు సమాచారం అందడంతో అధికారులు దాడి చేశారు. 36 బ్యాగుల్లో ఉన్న 2,123 కేజీల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అలాగే గ్రామాల్లో లబ్ధిదారుల నుంచి వీటిని కొనుగోలు చేసి తీసుకువచ్చిన ముగ్గురి మూడు మోటారు సైకిళ్లు, ఒక వ్యాన్ సీజ్ చేశారు. ఈ బియ్యాన్ని ముగ్గురు వ్యక్తులు మోటారు సైకిల్‌పై తీసుకువచ్చి గ్రామానికి చెందిన కర్రి రామిరెడ్డికి విక్రయిస్తున్నట్లు గుర్తించారు. పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేయడంపై కేసు నమోదు చేశారు. రూ.9,79,658 విలువైన 2,123 కేజీల బియ్యాన్ని సీజ్ చేయడంతో పాటు మోటారు సైకిలిస్టులపై క్రిమినల్ కేసు నమోదుకు పోలీస్ స్టేషన్‌కు సిఫారసు చేశారు, అలాగే రామిరెడ్డిపై 6ఏ కేసు నమోదు చేసి బియ్యాన్ని స్థానిక రెవెన్యూ అధికారులకు అప్పగించారు.

చిరుత ఎక్కడ!



ఈ నెల 15వ తేదీన ట్రాప్ కెమెరాలో రికార్డు అయిన చిరుతపులి కదలికలు

- కానరాని జాడ
- కెమెరాలకూ చిక్కని వైనం
- కొనసాగుతున్న అటవీ అధికారుల ప్రయత్నాలు

రాజానగరం: లాలాచెరువు, దివాన్ చెరువు రిజర్వు ఫారెస్టులో సంచరిస్తుందంటున్న చిరుతపులి జాడ చిక్కడం లేదు. అది ఎక్కడ తిరుగుతుందో తెలియడం లేదు. అటవీశాఖ అధికారులు గాలింపు చర్యలు చేపడుతున్నా, బోన్లు పెట్టినా కనిపించలేదు. నిఘా కెమెరాలకు కూడా చిక్కడం లేదు. లాలాచెరువు హౌసింగ్ బోర్డు కాలనీ సమీపంలోని మహా పుష్కరవనం పరిసరాల నుంచి చిరుతపులి ఒక జంతువును నోట కరుచుకుపోయిందని ఈ నెల 5న అర్ధరాత్రి సమయంలో ఒక ప్రయాణికుడు ఇచ్చిన సమాచారం అలజడి రేపింది. దానిని సురక్షితంగా బంధించి, అటవీ ప్రాంతంలో విడిచిపెట్టేందుకు అటవీశాఖ అధికారులు చేస్తున్న ప్రయత్నాలు రెండు వారాలు దాటుతున్నాగానీ ఇంత వరకూ సరైన ఫలితాన్ని ఇవ్వలేకపోయాయి. దీనితో రిజర్వు ఫారెస్టు ఏరియాను ఆనుకుని నివాసం ఉంటున్న వారితో పాటు అటువైపుగా ఉన్న జాతీయ రహదారిపై ప్రయాణించేవారు, రహదారి వెంబడి వివిధ రకాల వ్యాపారాలు చేస్తూ జీవనోపాధి పొందుతున్నవారు నిత్యం భయంగా జీవనం సాగిస్తున్నారు.

50 ట్రాప్ కెమెరాలు

చిరుతపులిని జాడను తెలుసుకునేందుకు అటవీశాఖ వివిధ ప్రాంతాలలో 50 ట్రాప్ కెమెరాలను అమర్చింది. మరికొన్ని ప్రాంతాలలో ఇనుప బోనులు ఏర్పాటు చేసింది. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేలా థర్మల్ డ్రోన్ కెమెరాను కూడా ఉపయోగించి శోధన చేస్తోంది. ఇన్ని చేసినా ఆ చిరుతపులి నాలుగు రోజులుగా ఏ కెమెరాకు చిక్కకుండా దోబూచులాడుతోంది. ఆదివారం తెల్లవారుజామున (15వ తేదీ) రిజర్వు ఫారెస్టులోని వివిధ ప్రాంతాలలో అటవీశాఖ అమర్చిన ట్రాప్ కెమెరాలలో చిరుతపులి కదలికలు రికార్డు అయ్యాయి. ఆ తరువాత ఇంతవరకు దాని జాడ తెలియలేదు.

పులి ఏమైంది!

చిరుతపులి ఆయా ప్రాంతాలలో ఉందా, ఎటైనా వెళ్లిపోయిందా అనే అనుమానాలు కలుగుతున్నాయి. కానీ చిరుతపులి రిజర్వు ఫారెస్టు ఏరియాలలోనే ఉందని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. పలుచోట్ల నేలపై కనిపించిన పాద ముద్రల ఆధారంగా అది రిజర్వు ఫారెస్టు ఏరియాలోనే తిరుగుతుందని గుర్తించామంటున్నారు. అంతేకాక ఆ ప్రాంతంలో పందులు, కుక్కలు అధికంగా ఉన్నాయని, అవన్నీ చిరుతపులి కోసం పెట్టిన బోనుల్లోకి వెళ్లడంతో తమ ప్రయత్నాలకు ఇబ్బంది కలుగుతోందన్నారు. అయితే అదృష్టవశాత్తూ చిరుతపులి వలన ఇంతవరకు ఎటువంటి ప్రాణనష్టం వాటిల్లలేదు.



రిజర్వు ఫారెస్టు ఏరియాలో ఏర్పాటు చేసిన ఇనుప బోను

అసత్య ప్రచారాలు

చిరుతపులి సంచారంపై కొందరు ఆకతాయిలు చేస్తున్న అసత్య ప్రచారాలు చేస్తున్నారని, వాటిని ఏమాత్రం నమ్మవద్దని అటవీశాఖ ఒక ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేసింది. అటువంటిపై వారిపై పోలీసులు శాఖాపరంగా చర్యలు తీసుకుంటారని హెచ్చరించింది.

శ్రీరామపురంలో చిరుతపులి కలకలం

దివాన్ చెరువు శివారు శ్రీరామపురంలోని రాకీ ఎవెన్యూ అపార్టుమెంట్ల సమీపంలో ఉన్న తోటల్లోకి బుధవారం రాత్రి చిరుతపులి దూకిందనే ప్రచారం జరుగుతోంది. ఈ వార్త ఆ ప్రాంతంలో ఒక్కసారిగా కలకలం రేపింది. శ్రీరామపురం నుంచి ఏవీ అప్పారావు జంక్షన్‌కి వెళ్లే రోడ్డులో గ్రామానికి కిలోమీటరు దూరంలో ఈ అపార్టుమెంట్లు ఉన్నాయి. వీటిలోని సుమారు 450 ప్లాట్లలో సుమారు వంద కుటుంబాలకు నివాసం ఉంటున్నాయి. పులి సంచరిస్తోందన్న వార్తలతో ఇక్కడ నివాసం ఉంటున్న వారితో పాటు ప్రస్తుతం సీతాఫలాల సీజన్ కావడంతో తోటల్లోకి వెళ్లేందుకు కూడా రైతులు భయపడుతున్నారు.

జిల్లా రిజిస్ట్రార్ల నియామకం



కె.ఆనందరావు



ఆర్.సత్యనారాయణ



సీహెచ్ నాగలింగేశ్వరరావు

కాకినాడ లీగల్: స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ బదిలీల్లో భాగంగా కాకినాడ, తూర్పుగోదావరి, బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల రిజిస్ట్రార్లతో పాటు మార్కెట్ అండ్ ఆడిట్ జిల్లా రిజిస్ట్రార్ బదిలీ అయ్యారు. ఈ మేరకు బుధవారం ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్‌పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు.

- కాకినాడ జిల్లా రిజిస్ట్రార్‌గా పనిచేసున్న పి.రామలక్ష్మి పట్నాయక్‌ను అల్లూరి సీతారామరాజు జిల్లా రిజిస్ట్రార్‌గా బదిలీ చేశారు. ఆమె స్థానంలో రాజమహేంద్రవరం జిల్లా రిజిస్ట్రార్‌గా పనిచేసున్న కె.ఆనందరావును నియమించారు.
- తూర్పుగోదావరి జిల్లా రిజిస్ట్రార్‌గా ఆర్. సత్యనారాయణను నియమించారు. ఆయన భీమవరం జిల్లా నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు.
- బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రిజిస్ట్రార్‌గా పనిచేసున్న జి.సాయితేజను బాపట్ల జిల్లా రిజిస్ట్రార్‌గా బదిలీ చేశారు. ఆమె స్థానంలో కర్నూలు జిల్లాలో పనిచేసున్న సీహెచ్ నాగలింగేశ్వరరావును నియమించారు.
- మార్కెట్ అండ్ ఆడిట్ జిల్లా రిజిస్ట్రార్‌గా పనిచేసున్న ఎల్.వెంకటేశ్వర్లు భీమవరం జిల్లా రిజిస్ట్రార్‌గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో రాష్ట్ర ఐజీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జె.జయలక్ష్మిని నియమించారు.

అభయమిచ్చారు.. ఆదుకున్నారు

- మహిళలకు అండగా నిలిచిన మాజీ సీఎం జగన్
- పిఠాపురంలో ఆర్థిక సాయం అందజేసిన మాజీ ఎంపీ వంగా గీత



బాధితులకు ఆర్థిక సాయం అందజేస్తున్న వంగా గీత

పిఠాపురం: టీడీపీ నాయకులు దౌర్జన్యంగా గృహాలు కూల్చివేయడంతో నిరాశ్రయులై కష్టాలు పడుతున్న ఇద్దరు మహిళలకు వైఎస్సార్ సీపీ నాయకులు అండగా నిలిచారు. పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలపై బుధవారం పిఠాపురంలోని పార్టీ కార్యాలయంలో రూ.1.50 లక్షల ఆర్థిక సాయం అందించారు. వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి వంగా గీత, పార్టీ నాయకుల చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరిగింది. వివరాలు ఇవీ.. పిఠాపురం నియోజకవర్గంలో ఏలేరు వరద ముంపు ప్రాంతాలలో ఇటీవల మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటించారు. ఆయనను పిఠాపురంలోని సీతారామపురం, యు.కొత్తపల్లి మండలం కొండెవరం పంచాయతీ కాశివారి పాకలు గ్రామానికి చెందిన మైలవరపు లోవలక్ష్మి, వాసంశెట్టి శ్రీలక్ష్మి కలిశారు. తమ గృహాలను కొందరు టీడీపీ నేతలు ధ్వంసం చేశారని, దీంతో నిరాశ్రయులయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులకు తెలియజేసినా ఏ విధమైన సహకారం అందించలేదన్నారు. ఈ సంఘటనకు కారకులైన వారిపై జిల్లా పోలీస్ గ్రీవెన్స్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందన్నారు. వారి కష్టాలను విన్న మాజీ సీఎం జగన్ వెంటనే స్పందించారు. వైఎస్సార్ సీపీ లీగల్ టీంను పంపించి, న్యాయపరంగా సహకారం అందించేలా చూస్తామని తెలిపారు. అలాగే మహిళల సమస్యను గుర్తించి, వారికి ఆర్థికంగా అండగా ఉండాలని పార్టీ తరపున సహకరించాలని తన వెంట ఉన్న మాజీ ఎంపీ, వైఎస్సార్ సీపీ పిఠాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి వంగా గీతకు సూచించారు. ఆయన ఆదేశాలపై బుధవారం పిఠాపురంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం పోలవరపు లోవలక్ష్మికి రూ.లక్ష, వాసంశెట్టి శ్రీలక్ష్మికి రూ.50 వేల ఆర్థిక సాయాన్ని పార్టీ తరపున అందజేశారు.

స్మార్త కర్మలకు వేదాలే మూలాలు



స్మార్తాపర విద్వత్సభలో మాట్లాడుతున్న వేద ఘనపాఠీలు

అమలాపురం టౌన్: స్మార్త కర్మలన్నింటికీ వేదాలే మూలాలని తిరుపతి వేద విశ్వవిద్యాలయం డీన్ దువ్వూరి ఫణి యజ్ఞేశ్వరశర్మ అన్నారు. స్థానిక సత్యసాయి కల్యాణ మండపంలో ఆపస్తంబ పురోహిత పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం జరిగిన 24వ స్మార్తాపర విద్వత్సభలో ఆయన ఉపన్యసించారు. ఈ స్మార్త సభకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నలు మూలల నుంచి 150 మంది వరకూ పురోహిత పండితులు హాజరయ్యారు. ఫణి యజ్ఞేశ్వరశర్మ మాట్లాడుతూ సమాజాన్ని ముందుకు నడిపించడంలో స్మార్తం చదువుకున్న పురోహిత పండితుల పాత్ర కీలకమన్నారు. మనిషి పుట్టింది మొదలు మరణించే వరకూ 16 కర్మలు ఆచరించి తీరాలని స్పష్టం చేశారు. వేద పరీక్షాధికారి గరిమెళ్ల విశ్వనాథం (భట్నవిల్లి), రాళ్లపల్లి సుబ్రహ్మణ్యశర్మ (తాపేశ్వరం), రాయప్రోలు శ్రీనివాస ప్రసాద్ శర్మ (కాకినాడ), మూల పల్లయ్య శర్మ (అమలాపురం), ప్రయాగ కిషోర్ శర్మ (తాడేపల్లిగూడెం), ఆకొండి వెంకటేశ్వర శర్మ (తాడిపత్రి) ముఖ్య అతిథులుగా వచ్చేసి తమ స్మార్త సందేశాలను వినిపించారు. అనంతరం లోక కళ్యాణార్థం సామూహిక వేద స్వస్తి జరిగింది. పురోహిత పండితులు ఆశీర్వచనం చేశారు. ఆపస్తంబ పురోహిత పరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు కర్రా వెంకట సుబ్రహ్మణ్య శర్మ, తోపెల్ల కార్తికేయశర్మ ఆధ్వర్యంలో పురోహిత పండితులకు సామూహిక సత్కారాలు జరిగాయి. పురోహిత పండితులు కర్రా వినాయక శర్మ, మరువాడ వెంకన్న, స్మార్త అభిమాని మండలీక ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

వశిష్ట నదీపాయపై వంతెన పనుల పరిశీలన



వంతెన పనులను పరిశీలించి, అధికారులతో మాట్లాడుతున్న ఏఐఐబీ ప్రతినిధులు

పి.గన్నవరం: ఊడిమూడిలంక – జి.పెదపూడిలంక గ్రామాల ప్రజల కోసం వశిష్ట నదీపాయపై రూ.49.5 కోట్లతో నిర్మిస్తున్న వంతెన పనులను ఏఐఐబీ ప్రతినిధుల బృందం బుధవారం పరిశీలించింది. ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ టీమ్ లీడర్ పవన్ కార్కి, ఇన్వెస్ట్ మెంట్ అసోసియేట్ మహమద్ తోషకూర్ రెహ్మాన్, ఏపీఆర్ఆర్‌పీ చీఫ్ ఇంజినీర్ సీవీ సుబ్బారెడ్డి తదితరులు వంతెన నిర్మిస్తున్న ప్రాంతాన్ని పడవపై వెళ్లి పరిశీలించారు. అనంతరం లంక గ్రామాల ప్రజలతో మాట్లాడారు. వంతెన నిర్మిస్తే లంక గ్రామాల ప్రజలకు జరిగే ప్రయోజనాలను తెలుసుకున్నారు. ఇంతవరకూ జరిగిన నిర్మాణ పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో వచ్చిన వరదల సమయంలో ఈ లంక గ్రామాల్లో పర్యటించిన నాటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో ఇక్కడ వంతెన నిర్మాణ పనులు ప్రారంభమైన విషయం విదితమే. ఏఐఐబీ బృందం వెంట పీఆర్ కాకినాడ ఎస్ఈ మల్లికార్జునరావు, అమలాపురం ఈఈ అలీముల్లా, డీఈఈ అన్యం రాంబాబు, కాంట్రాక్టు సంస్థ అధినేత పీపీ రాజు, సర్పంచ్ దంగేటి అన్నవరం ఉన్నారు.

దాణా ముసుగులో జీడిపప్పు దిగుమతి!

కాకినాడ: పశువుల దాణా ముసుగులో విదేశాల నుంచి ఇక్కడకు దిగుమతి చేస్తున్న జీడిపప్పును కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారని తెలుస్తోంది. పోర్టు వర్గాల విశ్వసనీయ సమాచారం ప్రకారం.. వియత్నాం నుంచి పశువుల దాణా దిగుమతి చేసుకునేందుకు ఎలాంటి సుంకం చెల్లించాల్సిన అవసరం లేదు. దీనిని ఆసరాగా చేసుకున్న కొందరు దిగుమతిదారులు సుమారు 8 నుంచి 10 కంటైనర్లలో అక్కడి నుంచి కాకినాడ రేవుకు జీడిపప్పును దిగుమతి చేసుకున్నారు. భారత్, వియత్నాం మధ్య ఉన్న ఒప్పందంలో భాగంగా పశువుల దాణా దిగుమతికి రాయితీ ఉండడంతో ఆ ముసుగులో జీడిపప్పును దిగుమతి చేసుకున్నారు. నాలుగైదు రోజుల క్రితం కస్టమ్స్ అధికారులు సదరు కంటైనర్లను స్వాధీనం చేసుకుని శాంపిళ్లను ల్యాబ్‌కు పంపించారు. అయితే విషయాన్ని మాత్రం బయటకు పొక్కకుండా గోప్యంగా ఉంచుతున్నారు. సంబంధిత అధికారులు కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించేందుకు ముందుకు రాకపోవడం పలు సందేహాలకు తావిస్తోంది. కంటైనర్లలో వచ్చిన సరకుపై సుమారు 30 శాతం అంటే రూ.కోటిన్నరకు పైగా ప్రభుత్వానికి కస్టమ్స్ సుంకం చెల్లించాల్సి ఉంటుంది. దీనిపై అధికారులు స్పష్టత ఇవ్వలేదు.

ఆర్టీసీ బస్సులో గంజాయి స్వాధీనం

గోకవరం: ఆర్టీసీ బస్సులో గంజాయి తరలిస్తున్న ఇద్దరిని గోకవరం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గోకవరం మండలం రామన్నపాలెం వద్ద గంజాయి కట్టడి కోసం ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద ఆర్టీసీ బస్సులో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరిని పట్టుకున్నారు. వారి నుంచి 30 కేజీల వరకూ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారు మహిళలుగా తెలిసింది. పోలీసులు వివరాలు వెల్లడించలేదు.

సాక్షి క్లాసిఫైడ్స్

Services

GOLD FINANCE



- బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299 [B-2561]

Wanted

- ప్రముఖ ప్రసిద్ధి గాంచిన కంపెనీలో Team Leaders AMP, RJY, KKD, MDP మరియు చుట్టుప్రక్కల ప్రాంతాలలో పనిచేయుటకు M/F కావలెను. Q:10th above. G.V.కృష్ణ. 99884 34555 [R-1229096]
- Pice app ఆఫ్ బోర్డింగ్ ఫీల్డ్ వర్క్ చేయుటకు ఎంప్లాయిస్ కావలెను. శాలరీ: 17 వేలు +T.A 3 వేలు,Q: ఇంటర్/డిగ్రీ. సెల్: 9912126586,9948212327. [A-1348]
- ఆప్తా హోమ్‌కేర్ హైదరాబాద్ కేర్‌టేకర్స్ కావలెను. జీతం: 16–20 వేలు, సంవత్సరం లోపు 22–25 కి పెరిగే అవకాశం 20–45 లోపు M/F ఉచిత భోజనం వసతి. 76809 22316 [G-2459]
- ప్రముఖ ప్రసిద్ధి గాంచిన కంపెనీలో టీమ్ లీడర్స్ అమలాపురం మరియు చుట్టుప్రక్కల ప్రాంతాలలో పనిచేయుటకు M/F కావలెను. Q: 10th Above. ఎస్.శ్రీనివాసరావు. 98497 97925 [R-1229097]
- రాజమండ్రి, వర్ల్పీపట్నంలో ప్ర॥ కం॥ స్టార్ హోటల్స్, షోరూమ్స్ నందు సెక్యూరిటీ గార్డ్సు, సె॥ సూపర్‌వైజర్స్ కావలెను. జీ:12–15 వేలు. రూం+భో. రాజ్ సెక్యూరిటీ, దేవీచౌక్, రాజమండ్రి. 93922 69369 [R-743]
- ప్రముఖ కంపెనీలో వర్క్ చేయుటకు స్త్రీ పురుషులు కావలెను. Qul:10th-డిగ్రీ, Sal:20k-30k మీ అడ్రస్ వాట్సప్ చేయగలరు. వర్క్ ఫ్రం హోం అవకాశం కలదు. 9030612463 [G-9038]
- Male హెల్పర్స్ కావలెను. రోజుకు 600/– నెలకు 18,000/–. 20 నుండి 40 సం॥ల మధ్య గలవారు. సంప్ర॥ శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్స్ : హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్‌స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ. సెల్ : 97019 67403 [R-68]
- హరేకృష్ణ హోంకేర్ విజయవాడ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ:18K. Ph:9640528899, 9640648899 [H-796278]
- కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15 వేలు – 40 వేలు, ఫ్రీ రూం+భోజనం. HYD. 7995984445 [HA-98491]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు
సాక్షి క్లాసిఫైడ్స్
నాలుగు లైన్లకు రూ. : 400/-
అదనపు లైనుకు రూ. : 90/-
GST 5% Extra
సర్వే నెం.264, ADB రోడ్, రాజానగరం.
ఫోన్స్: 0883-2483010

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
ఆఫీస్ చిరునామా: డి.నెం.6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి వీధి, ఇన్నీస్‌పేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ ' గా పిలువబడేది. [illegible] 9-11-2022 [illegible] (30-11-2022 [illegible]) [illegible] 2013 [illegible] శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 [illegible] డి.నం.28-1-7/1, 1వ అంతస్తు, [illegible] రామచంద్రపురం : 533255, తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ [illegible]

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 [illegible] 2002 [illegible] సెక్షన్ 13(12) [illegible] శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ [illegible]

[illegible] సెక్షన్ 13(4) [illegible] 13.09.2024 [illegible]

రుణగ్రహీత మరియు గ్యారంటర్ల పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తము బకాయి	ఆస్తిని స్వాధీన పర్చుకొనిన తేది
1. గుత్తుల వెంకటేశ్వరరావు, తండ్రి : పీరాజు, [illegible], డి.నెం.6-116, వెదురుపాక : 533 345, రాయవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా. 2. గుత్తుల పీరాజు, తండ్రి: [illegible], రైతు, డి.నెం.6-116, వెదురుపాక : 533 345, రాయవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా. 3. గుత్తుల అర్జున్, తండ్రి : పీరాజు, ఎలక్ట్రికల్ షాప్ వ్యాపారం, డి.నెం.6-116, వెదురుపాక : 533 345, రాయవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా.	లోన్ అకౌంట్ నెంబరు : RMCP1TF2111300004 కు రూ.44,17,841/- ([illegible]) డిమాండ్ నోటీసు : తేది.27.01.2024	13.09.2024

దస్తావేజు నెం.6/2022 (ఎమ్.ఓ.డి) ఎస్.ఆర్.ఓ రామచంద్రాపురం వారి [illegible] ఆస్తి

[illegible] ఎ.1.20 సెంట్లు [illegible] ఎ.0.64 1/2 సెంట్లు [illegible] ఎ.0.30 సెంట్లు [illegible] 1148, డి.నెం.6-145 [illegible]

[illegible]

తేది : 13.09.2024, స్థలం : రాజమండ్రి సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
ఆఫీస్ చిరునామా: డి.నెం.6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి వీధి, ఇన్నీస్‌పేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

స్వాధీనత ప్రకటన

[illegible] సెక్షన్ 13(12) [illegible] సెక్షన్ 13(4) [illegible] 13.09.2024 [illegible]

రుణగ్రహీత మరియు గ్యారంటర్ల పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తము బకాయి	ఆస్తిని స్వాధీన పర్చుకొనిన తేది
1. [illegible] 2. కంచికొండ వెంకట కృష్ణయ్య, తండ్రి : సుబ్బారావు (లేట్), [illegible], డి.నెం.8-11, [illegible] 3. కంచికొండ సత్యవతి (మరణించినారు) 4. [illegible] వీర వెంకట సత్యనారాయణ, తండ్రి : వీర వెంకట రామారావు, [illegible] 5. [illegible] 6. [illegible] 7. [illegible] C/o. కంచికొండ వెంకట కృష్ణయ్య, తండ్రి : సుబ్బారావు (లేట్), డి.నెం.8-11, [illegible] (2, 5, 6 & 7 మరణించిన 3వ వారి యొక్క చట్టపరమైన వారసులుగా, 2వ వారు [illegible])	లోన్ అకౌంట్ నెంబరు : RMCP1TF1903310001 కు రూ.31,03,013/- ([illegible]) డిమాండ్ నోటీసు తేది.12.03.2024	13.09.2024

దస్తావేజు నెం.1824/2019 (ఎమ్.ఓ.డి) ఎస్.ఆర్.ఓ [illegible] 192 [illegible] 160.53 [illegible] 1148 [illegible] డి.నెం.7-343 [illegible] ఉత్తరం : రాజ వీధి – 52 అడుగులు.

[illegible]

తేది : 13.09.2024, స్థలం : రాజమండ్రి సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్